# 1983 ఉగాది కథానికల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ!

**దేశానికి ముప్పు వాటిల్లింది. దేశం జైలుకెళ్ళింది-జూన్ నెల ఇరవైఆరో తారీఖు ఉదయం. విద్యార్థులను, మేధావులనూ, రాజకీయ నాయకులనూ, మూకఉమ్మడిగా అరెస్టు చేస్తూన్న రోజులు. దేశభక్తులందరూ ఫాసిస్టులుగా పరిగణించబడిన అత్యవసర పరిస్థితి రోజులు.**

**నియంతతో గొంతు కలిపి అమ్ముడుపోయిన కవులూ. ఆస్థానకవులూ. అరసం కవుల సభలూ. సమావేశాలూ నిర్వహిస్తూన్న పాపిష్టి రోజులు.**

ఆ రోజుల్లో....

పౌర హక్కులు కావాలన్నవాళ్ళు— స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కావాలన్నవాళ్ళు— ప్రజాస్వామ్యవాదులందరూ. దేశద్రోహులుగా. విద్రోహులుగా పరిగణించబడ్డారు. స్వార్థపరులు. అవకాశవాదులు, వందిమాగధులు. రాజకీయ గూండాలు మాత్రమే దేశభక్తులుగా గుర్తించబడ్డారు.... ఈ రోజుల్లో లాగానే.

దేశమంతా వారంట్లు. అరెస్టులు. రెయిడ్స్. లాకప్పులు. లాఠీ చార్జీలు. కాల్పులు. దేశంలోని పోలీసులు ముందు జాగ్రత్త కోసమై జాతిభద్రత కోసమై మనుషుల చుట్టూ తిరుగుతున్నారు. మనుషులు పోలీసు స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు.

వన్‌టవున్ పోలీసు స్టేషన్.

ఉదయం ఎనిమిది దాటుతోంది.

తల నెరిసిన పల్లెటూరి పెద్దమనిషి స్టేషన్ ఆవరణలో అడుగుపెట్టాడు. నలిగిన ధోవతి. అర్థచేతుల అంగీ. పాలిష్ లేని మోటు చెప్పులు. కళ్ళు కాంతి విహీనంగా వున్నాయి. స్టేషన్ ఆవరణలోని జామ చెట్టు క్రిందనిలబడి భుజాన వున్న ఉత్తరీయంతో చెమట తుడుచుకోసాగాడు.

"నమస్కారమండీ వెంకటేశ్వర్‌రావ్ గారూ!.... ఏమిటీ ఈవేళ ఇంత ఆలస్యమైంది.... ఎంతవరకూ వచ్చింది మీ కొడుకు విడుదల. ఏమైనా గట్టి ప్రయత్నాలు చేస్తున్నారా?"....స్నానం ముగించుకొని జామ చెట్టుపై టవలు ఆరవేస్తున్న లెక్చరర్ రామరాజు పలకరించసాగాడు-అతనిని.

"ప్రయత్నమంటే .... చేసే పద్ధతిలో చేస్తున్నాంగానీ కాలం కలిసిరావటం లేదు. ఈ ఇరవై రోజులనుంచి లీడర్లను కానేవాళ్ళ ఇళ్ళచుట్టు తిరిగినా. వాళ్ళతో దగ్గర సంబంధాలున్న బ్రోకర్‌గాళ్ళందరికీ తాగబోయించినాను. చికెనీ బిర్యానీలు తినిపించిన అయినా పని కాలేదు. బ్రోకర్‌గాళ్ళతో పని కాదని తెలుసుకొని ఈ ఆఫీసర్ల కారు డ్రయివర్లను కొట్టిచూసినా. మీ దొరసానితో ఈ పని చేయించిపెడితే మీ కట్టె ముంచుకోనని బేరమాడి చూసినాను. కానీ లాభం లేదు. ఇది మామూలు ముచ్చట కాదంట. ఢిల్లీకిపోయి పోంశాకతో మాట్లాడాలంటాన్రు. ఢిల్లీకిపోవడమంటే మాటలా? ఎంతో కరుసుతోకూడిన పని .... అక్కడ అంతా అంగ్రేజీ. ఇంగ్లీషు వచ్చిన లీడర్ని వెంటబెట్టుకుని ఢిల్లీ పోవాలి నేను. ఇక అక్కడ నాకు. వాడికీ లాడ్జింగ్ కరుసు. హోటళ్ళకరుసు, ఆఫీసులచుట్టు తిరగడానికి చిన్న కార్ల కిరాయికరుసూ....ఒక్కటేమిటి? దివాలాతీయ్యడమే ననుకోండి. ఇక తిరపతి ఎంకన్న దగ్గరకు పోకుండానే సవరమవతయ్యి పైసలు....ఇక ఆ అప్పు తీరటానికి రెండు మూడెకరాలు అమ్ముకోవాల్సిందే.. ఏంచెయ్యాలో పాలుబోవటం లేదు.. ఇంతకీ నా కొడుకు...రాజన్న... ఎటుబోయిండు?" అన్నాడు అతను.

"మీ రాజేశ్వర్రావ్ ఇప్పుడే స్నానం చేసి లోపలికి పోయిండు.... ఇప్పుడే పంపిస్తానుండండి—" బ్యారక్‌లోకి నడిచాడు రామరాజు.

"జర్ర తొందరగ తోలియ్యండి—" ఆయన అన్నాడు బ్యారక్ కేసి చూస్తూ.

రాజేశ్వర్రావ్ యం. బి. బి. యస్. ఫైనల్ ఇయర్ విద్యార్థి. విప్లవ కార్యక్రమాలతో సన్నిహిత సంబంధాలున్నాయనీ. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో వైద్య కళాశాల ఆవరణలో జరిగిన ఘర్షణలలో ప్రముఖ పాత్ర వహించాడన్న ఆరోపణపై మూడు వారాల క్రితం అరెస్టు చేయబడ్డాడు తన స్వగ్రామంలో.

సాధ్యమైనంత ఎక్కువగా ముఖానికి చిరునవ్వు పులుముకుంటూ. రాజేశ్వర్రావ్ బ్యారక్ దిగి తండ్రివైపు నడవసాగాడు.

తండ్రి ప్రతి చిరునవ్వు నవ్వలేదు. రెప్పవాల్చకుండా తన కొడుకుకేసి చూడసాగాడు.

సన్నగా ఎర్రగా ఉన్న తన కొడుకు ఈ మూడు వారాలలో మరింత నలిగిపోయాడు. ఎన్నో ఆశలు నిలుపుకొని. ఎన్నో కష్టాలకోర్చి చదివిస్తూంటే చివరి సంవత్సరంలో ఈ విధంగా పోలీసుల చేతుల్లో బడటం. అతనిని బాగా కృంగదీసింది.

"బాపూ! నీకు ఇంత పొద్దుగాల్నే బస్సు ఎక్కడ దొరికింది. మబ్బులో నాల్గింటికి లేస్తే తప్పనీవు ఇంత త్వరగాఇక్కడకుచేరలేవు. ఇంత త్వరగా వచ్చి నీవు ఇక్కడ చెయ్యవలసిన పనేముంది?....సాయంత్రం దాకా ఈ జామ చెట్టుక్రింద కూర్చొని. కూర్చొని. రాత్రికి మళ్ళి ఇల్లు చేరటం మినహా నువ్వు చేసే పనేముందిక్కడ?.... ఇంటివద్ద కూర్చొని హాయిగా వ్యవసాయం చూసుకోక".... .... దిగులు గూడుకట్టుకొన్న తండ్రి కళ్ళల్లోకి చూస్తూ అతను అన్నాడు.

"నీకంతా పరాచికంగా వుందిరా రాజన్నా!.... తతిమ్మా సదువుకొనే పిల్లగాళ్ళను రెండు రోజుల కిందటే ఇడిసిపెట్టి నా కొడుకు నెందుకుంచినట్లని.... నీ తల్లి కడుపు చెరువయ్యేట్టు మొన్న రేత్రి నుంచి

---

ఒకావిడ తన దురదృష్టం గురించి పక్కింటావిడతో యిలా వాపోయింది.— "వదినా! నా తలరాత తగలడినట్టే వుంది.



ఎందుకంటే-నేను కోడలుగా వున్నప్పుడు నాకు మంచి అత్తగారు దొరకలేదు. నేను అత్తనయ్యాక నాకు మంచి కోడలు దొరకలేదు!"

కృష్ణారావుమీద రెండు పెళ్ళిళ్ళు చేసుకున్నందుకు కోర్టులో కేసు నడుస్తోంది. జడ్జీగారు తీర్పు యిచ్చాక: "మీపై మోపిన నేరం రుజువు కాలేదు. మిమ్మల్ని వదిలేశాం. మీరు యింటికెళ్ళవచ్చు" అన్నాడు.

కృష్ణారావుకు అర్థంకాలేదు. "అయ్యా! యింతకీ నేను ఏ యింటికి వెళ్ళాలి?" అన్నాడు.

—వాసాల నరసయ్య. కరీంనగర్



# విలాపాగ్నులు

## తాడిగిరి పోతరాజు

ఒకటే ఏడుపు.... "ఇయ్యాల ఇడిపించుకొత్తా.... ఇయ్యాల ఇడిపించుకొత్తా!"—ని దానితో బొంకలేక నేను సచ్చిపోతన్నా .... మా కష్టాలు నీకు పగాదికాలయిపొయ్యె. ఒరేయ్.... రాజన్నా! సర్కార్కు 'కిలాఫ్' పనులు నువ్వు ఎందుకు చెయ్యాలి? .... పోలీసుల చుట్టూ నే నెందుకు తిరగాలి".... ఆవేశపడిపోసాగాడు తండ్రి.

తల్లి వేదన తలచుకొని అతని కళ్ళు చెమర్చాయి. తండ్రి మనోవ్యథ తనకు అవగతమైంది.

తన మనసుపై ఈ నిర్బంధం ఏరకమైన ప్రభావం చూపించలేదనీ, తాను మానసికంగా ఏ మాత్రమూ చలించలేదన్న అభిప్రాయం కల్గించటానికే తాను ఆ మాట అన్నాడు కానీ తండ్రికి మనఃకష్టం కల్గించటం తన ఉద్దేశం కాదు. ఇప్పుడిక తండ్రిని ఎలా సంతోషింప చెయ్యాలో తెలియక తికమక పడిపోసాగాడు.

రెండు నిముషాల మౌనం తరువాత తండ్రికి కొంత ఆవేశం తగ్గింది. పోలీసు కస్టడీలో ఉన్న కొడుకుని నోటికొచ్చినట్లు మాట్లాడటం తనకు సబబు కాదని అనుకోసాగాడు తండ్రి. కొడుకుతో మళ్ళీ మాటలు ఏ విధంగా కలపాలో తెలియక దిక్కులు చూడసాగాడు.

స్టేషన్ ముందు పెద్ద వేపచెట్టు.

పండిన వేపాకు కప్పుపై గాలి వెంట అన్నీ అసహ్యంగా వున్నాయి. ఎదురుగ్గా వున్న వేపచెట్టు చుట్టూ అరుగు. రాత్రి డ్యూటీ దిగిన సెంట్రీ పోలీసులు ఎర్ర టోపీలు ప్రక్కన పెట్టుకొని "టీ" త్రాగుతున్నారు.

"రాజన్నా!.... మనం కూడా ఛాయి తాగుదామారా?" అని కొడుకుని ప్రశ్నించిన వెంకటేశ్వర్రావ్‌గారు అతని సమాధానం కొరకు ఎదురు చూడకుండా.... హసూరే గఫూర్ సాబ్ – అని చిరపరిచిత కంఠంతో పోలీస్ కానిస్టేబుల్‌ని పిలిచాడు. అరుగుమీదున్న కానిస్టేబుల్స్‌లో ఒకరు దిగి ఎంతో వినయవిధేయతతో పరుగులాటి నడకతో వారిని సమీపించారు.

"నమస్తే రావ్‌సాబ్ పిలిచిన్రా.?" అవి ఉర్దూలో అడిగాడు.

"నమస్తే.... నమస్తే.... రాత్రి ఈ పోరగాళ్ళకు తిండి తిప్పలేమైనా అరుసుకున్నారా ?"

"పైనలు లెవ్వనిచెప్పి అమీన్ సాబ్ సింగిల్ భోజనాలే తెప్పించిండు."

"పిల్లగాళ్ళకు తిండీ తిప్పలు లేకుండ ఎన్నాళ్ళుంచుకుంటారంటయ్యా ఇక్కడ? రామడుగు టేషన్‌లో పదిహేనురోజులుంచుకుంటిరి. ఇక్కడకొచ్చి వారం రోజులు గడిసిపోయె. కన్నకడుపు తీపితో మేం మీ టేషన్ చుట్టూ తిరగలేక సత్తన్నాం.... 'ఇయ్యాల ఇడిసిపెడతారు .... ఇయ్యాల ఇడిసిపెడతా'రని ఆశతో పడి ఇక్కడే పడిగాపులు కాత్తున్నాం. ఇగో....మీరు పోలీసోల్లు ముగ్గురు. పిల్లగాళ్ళు ఇద్దరు. వాళ్ళ సార్ ఒకడు....నాతో మొత్తం ఏడు. పొయ్యి ఏడు స్పెషల్ ఛాయిలు పట్టించుకురా...." అంటూ అయిదు రూపాయల నోటు చేతిలో పెట్టాడు.

తండ్రిలో ఇంతకు ముందున్న ఆవేశం తగ్గిపోయినందుకు అతను సంతోషించాడు.

"మరి బిడ్డా! ఇప్పుడు నీతోపాటు ఇంకా ఇద్దరేనా ?....ఇంకా రాజకీయ పార్టీల వాళ్ళెవరినైనా ఉంచిన్రా"....

"అంతే....ఇంకెవరూ లేరు. లెక్చరర్ సార్. నేను కాక జమ్మికుంట కాలేజీ సెక్రటరీ. ఇద్దరం స్టూడెంట్సుం .... మొత్తం ముగ్గురమే"....

"మరి బిడ్డా ...మిమ్మల్నే ఎందుకుంచినట్లు?....గదే నాకు మనసున బట్టటంలేదు. ఈ పోలీసోల్లకు రూపాయో, అర్ధో ఇచ్చి జర్ర ఆ మతలబు తెలిసికోక పోతివిరా?"..

"ఈ పోలీసోల్లకేం ఎరుకనే బాపూ!.... వాళ్ళు చిన్న ఉద్యోగస్తులు.... మాకు కావలా కాయటం మినహా వారికేం తెలియదు. అంతా సి. ఐ. డీ. వాళ్ళ ఇష్టం. యస్. పి. సాబ్ ఇష్టం .... వాళ్ళు ఎప్పుడు ఇడిసిపెట్టమంటే అప్పుడే ఇడిసిపెడతారు ఈ పోలీసులు".... సమాధానమిచ్చాడు.

"వుంచితే అందర్నీ వుంచాలిగానీ.... అందర్నీ ఇడిసిపెట్టి మిమ్ముల్ను ముగ్గుర్నే వుంచుతున్నారంటే నాకు అనుమానంగా వుంది.... నీయవ్వ. ఈ వారం రోజుల నుంచి తిన్న తిండిఏమవుతుందో ఏమో?.... ఒకటే నీరసం. కాళ్ళు గుంజుడు .... మిమ్ముల్ను ఏం చెయ్యదల్చుకున్నారో తెలుసుకుందామంటే అందరూ "మాకు తెలియదు.... మాకు తెలియదు"— అని అంటారు. ఈ పోలీసోల్ల కత ఏందో. లచ్చనం ఏందో అడిగే మొగాడే లేకుండా పోయిండు ఈ రాజ్యంలో .... అటు ఇంటికిపోతే నీ తల్లి ఘోష సూడలేకపోతున్నాను. ఇటు సూడబోతే ఇదీ కత...." అంటూ తనలోతాను మాట్లాడుకొంటున్నట్లు జామచెట్ల ఆకుల్లోకిచూస్తూ పలికాడు.

'టీ'కోసం వెళ్ళిన కానిస్టేబుల్ హోటల్ పిల్లవానితో 'ఛాయి'లు పట్టించుకొచ్చాడు.

"మీ సార్‌ను గూడా పిలువు.... మన నల్గురం ఈడనే తాగుదాం" అంటూ తతిమ్మా ఇద్దరినీ పిలిచే బాధ్యత కానిస్టేబుల్‌కు పురమాయించి మళ్ళీ మాట్లాడసాగాడు.

"ఇగో ...ఆ సార్. రామరాజును సూత్తంటే నాకు సంబరమనిపిస్తది. సీకూ చింతా లేకుండా సొంత ఇంటిలో లాగానే తానంచేసి నిబ్బరంగా సదువుకొంటాడు. సకలం ముకలం పెట్టుకొని (బావిపేట) ...సబ్బూ, గిబ్బూ, తువాలా, బట్టలూ, అన్నీ వచ్చినప్పుడే పట్టుకొచ్చుకొన్నాడా" ... ముఖమంతా చిరునవ్వు కాంతులతో నిండిపోయింది. మనిషిని ఏ అనుభూతి, ఏ క్షణాన ఎలా పరవశింపచేస్తుందో ఊహించటం కష్టం.

"అవును బాపూ.... మమ్ముల్నందర్నీ విడిచిపెడ్తే విడిచిపెట్టవచ్చు. కానీ వారిని మాత్రం విడిచిపెట్టరు. ఈ సంగతి వారికి స్పష్టంగా తెలుసు. అందుకని బట్టలూ, పుస్తకాలూ, షేవింగ్ సెట్ అన్నీ సర్దుకొని తీసుకొని వచ్చారు. ప్రజాఉద్యమాలలో పాల్గొనటమంటే సరదాకాదు. చిత్తశుద్ధి, గట్టి సంకల్పం ఉండాలి. పోలీసులు పట్టుకోగానే బెంబేలుపడిపోయి, జైలుకు పోవాలంటే కన్నీళ్ళు కార్చేవాళ్ళు ఈ ఉద్యమాల వైపు రాకూడదు. ఈ ఉద్యమాలకు నాయకత్వం వహించేవాళ్ళు ఈ ఉద్యమాల పర్యవసానం ఏమిటని మొదటే ఆలోచించుకొని రంగంలోకి దిగాలి —"

"మరి లేకుంటే....ఇది....గోలికాయల ఆటనా ....ఇష్టవం అంటే మజాకా.... పోలీసు దెబ్బలు. జైలుపాలు కావటం అన్నీ ఉంటాయి"....

పూర్తి సాంకేతిక విజ్ఞానం కలిగిన



సంతోష్®
ట్రాన్సిస్టర్లు, టేప్ రికార్డర్లు, టు-ఇన్-వన్‌లు
మరియు స్టీరియోలు

A.P. డిస్ట్రిబ్యూటర్స్: రంగా & కో గుంటూరు-3.

అంతలో ఆ లెక్చరర్‌ను, మరొక స్టూడెంట్‌నూ వెంటబెట్టుకొని వచ్చాడు కానిస్టేబుల్. వాళ్ళకు 'టీ'గ్లాసులు నాలుగు అందించి మిగతావి పట్టించుకొని బ్యారక్ వైపు వెళ్ళాడు. ఆ గ్లాసులు అందుకున్న ఆ నలుగురూ మునిగాళ్ళపై ఎదురెదురుగా కూర్చున్నారు— చలిమంట చుట్టూ కూర్చు న్నట్లు.

"పోలీసులు విడిచిపెడితే మాకు ఇళ్ళకు రావటానికి దారి తెలియదని మీరు రోజూ ఇక్కడికి వస్తున్నారా? రావ్ సాబ్.... రోజూ మీ రిక్కడకు రావటం మాకూ పోలీసులకూ "ఛాయి"లు త్రాగించటం.... ఏమిటిదంతా?.... పైసలన్నీ వృధా చేసి కొంటున్నారు." రామరాజు అన్నాడు.

"మిమ్మల్లను ఇడిసిపెట్టాలేగానీ.... ఈ పైసలాకలెక్కా జమా! పిచ్చ గుంట్ల పైసలు.... ఇడిసిపెట్టమను. ఇప్పుడంటే ఇప్పుడే, పెద్ద దావత్ (విందు) ఇచ్చి పారేస్తా!...." అన్నాడతను, రామరాజు భుజంపై చెయ్యి వేసి నిమురుతూ.

త్రాగిన ఖాళీ గ్లాసులన్నీ లెక్కించి హోటల్ పిల్లవాడ్ని పంపించి, రిస్టువాచీ చూసుకొన్నాడు కానిస్టేబుల్.

"సాబ్.... పది గంటలవుతోంది. యస్. పి. సాబ్‌గానీ, సి. ఐ. డి. సర్కిల్ సాబ్‌గానీ రావచ్చు. మీరు వెళ్ళండి.... వాళ్ళు వచ్చిపోయినాంక, మళ్లీ వద్దురుగానీ" ....బ్రతిమాలుతూన్న చూపులతో అర్థించాడు.

"రాజన్నా! మీరు లోపలికి పోండ్రి.... ఎప్పుడు ఇడిసిపెట్లాలని రాసుందో మీ నొట. మనం, మాట్లాడుకొని చేసేదేముంది? ....పాపం పోలీసోల్లకు మాట తెప్పించటం మినహా....నేను బస్సుస్టాండ్ ముఖాన బోయి అటటు తిరిగిసూత్తా, యస్. పి. సాబ్‌తో మాట్లాడే లీడర్‌గా డెవడైనా దొరుకుతాడేమో? ఈ ఖాదీ గుడ్డల కొడుకులు ఇయ్యాలా రేపు ఎవరూ కనబడటం లేదు....పట్నంలో మీటింగులు నడుస్తున్నా యంట"—

స్వగతంగామాట్లాడుకొంటూఉత్తరీయం విదిలించుకొని భుజంపై వేసికొని నిరాశగా కాళ్ళీడ్చుకుంటో వెళ్ళిపొయ్యాడు.

* * *

రాజేశ్వర్రావ్ మెల్లగా, నిరాశగా అడుగులు వేస్తూ స్టేషన్ గేటు దాటుతున్న తండ్రిని పరిశీలనగా చూశాడు. ఈ మూడు వారాలుగా ఎంతో బక్కచిక్కి ముందుకు వంగబడిపొయ్యాడనిపించింది. వీధి మలుపు తిరిగే వరకూ తండ్రిని పరిశీలనగా చూసి బ్యారక్‌లోకి వెళ్ళిపొయ్యాడు.

నిర్బంధంలో వున్న విద్యార్థుల కాపలా నిమిత్తమై, ప్రత్యేకంగా నియమించబడ్డ రిజర్వ్ పోలీసు దళంలో ఒక బ్యాచ్ డ్యూటీ దిగిపోయింది. తుపాకులు చేతులు మారాయి. తుపాకులు అందించి డ్యూటీ దిగిన చేతులు బూట్లు విప్పుకొంటున్నాయి. విడిచిన యూనిఫారాలను చెక్కపెట్టెల్లో సర్దుకొంటున్నారు. ముందుగానే సర్దుకొన్న వాళ్ళు బనియన్లతో లెక్చరర్ రామరాజు ఎదురుగ్గా కూర్చున్నారు—ట్యూషన్ చెప్పించుకుంటూన్న విద్యార్థుల్లా.

రామరాజు వాళ్ళ మనసులకు హత్తుకు పొయ్యేలా మాట్లాడుతున్నాడు.

ఉత్తరప్రదేశ్‌లో పోలీసు కానిస్టేబుల్స్ యూనియన్ ఉందని,అటువంటియూనియన్ ఏ. పి. పోలీసులకు లేకపోవటం విచారకరమనీ వివరిస్తున్నాడు. అక్కడ పోలీసులు తమ కోర్కెల సాధనకు సమ్మెచేస్తే,కొందరిని ఉద్యోగాల నుంచి తీసివేశారనీ. పోలీసులు సమ్మెచేస్తే ప్రభుత్వం సైన్యాన్ని పిలిపించి కాల్పులు జరిపించిందనీ....ఇంకా ఎన్నో వివరాలు చెబుతున్నాడు.

కళ్ళప్పగించి చూస్తున్నవాళ్ళు శ్రద్ధగా

నవసాహితి ప్రచురణలు వెలువడినవి!

సత్యం-శివం-సుందరం-యండమూరి వీరేంద్రనాథ్-డి. ప్రభాకర రూ.10/-
వీరభద్రరావు పద్మి-యండమూరి వీరేంద్రనాథ్ రూ.20/-
ప్రేమికరాణి (డైరెక్ట్ నవల)-పోల్కంపల్లి శాంతాదేవి రూ.15/-
తామర పువ్వు (డైరెక్ట్ నవల)-పోల్కంపల్లి శాంతాదేవి రూ.20/-
కాంతి కిరణాలు (డైరెక్ట్ నవల) - లక్ష్మి
ఎగిరేచే కడలి తరంగం - కొమ్మనాపల్లి గణపతిరావు-రూ.15/-

మీ దగ్గర వున్న బుక్‌స్టాల్‌లో అడగండి లేదా పుస్తకం ధరలో రూ.5/- తగ్గించి M.O. చేయండి. ఆ రూ. 5/- లకు V.P.లో పంపగలము.

నవసాహితి బుక్ హౌస్
ఏలూరు రోడ్
విజయవాడ-520002

సరూప్ లేప్
మొటిమలు మటుమాయము చేసి ఎల్లప్పుడు కలువలవలె కాంతివంతముగా చేయును





అమృత్ మలామ్
కాళ్లపగుళ్లు. పెదవుల పగుళ్లు శరీరము పగుళ్లను లేకుండా చేసి శరీరమును మృదువుగా వుంచును కాళ్లు పాయుట నివారించును

డిస్ట్రిబ్యూటర్స్:- శ్రీసత్యసాయి ఎంటర్‌ప్రైజెస్. విజయవాడ-1.
SUVARNA

డా॥ పి. వి. కె. రావ్, B. A.
వైద్య విద్వాన్-వైద్యాచార్య



వివాహం వాయిదా వేయ అవసరం లేదు. దాంపత్య సౌఖ్యం లోపించుట,వరముల బలహీనతలకు ఆయుర్వేద చికిత్స కలదు.

రావూస్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి
ఫోన్స్: 3700 & 4010

SUVARNA

తలలూపుతున్నారు.

పన్నెండున్నరయింది.

గుడు-గుడు-గుడు.... డీసెల్ ఆయిల్ ఇంజన్ రొద. తెల్లరంగు జీపు స్టేషన్ ఆవరణలోకి రాసాగింది. అందరికీ చిరపరిచితమైన రంగు- చిరపరిచితమైన నవ్వడి. కూర్చున్న పోలీసులు యాంత్రికంగా లేచి నిలబడి 'ఫ్రీజ్' అయిపోయ్యారు.

పోలీసు శాఖ వాహనం. ప్రభుత్వ వాహనం. హుందాగా గర్జించి మౌనంపాటించింది. చక్కగా ఇస్త్రీ చేయబడి నున్నితంగా నాజుగ్గా ఉన్న టెరికాటన్ ఖాకీ యూనిఫామ్ ఫ్రంట్ సీటునుంచి టక్కున దూకింది. దాని వెనుక మరొక స్థూలకాయం. ఆ స్థూలకాయం చంకలో ఆఫీసు ఫైలు. ఆ ఫైలులో నిర్బంధితుల జీవితాల వివరాలు.

నిలబడిన సెంట్రీ పోలీసుల్లో రిఫ్లెక్స్ యాక్షన్.

'టక్'-మన్న బూట్ల శబ్దంతో-దిగిన అధికార్లకు శాల్యూట్.

దిగిన ఆఫీసర్లు ఆఫీసురూమ్‌కు నడిచారు.

స్టేషన్ ఆవరణలో నిశ్శబ్దత-గుసగుసలు. సెంట్రీలపై పనులు జరుగుతున్నాయి.

"యస్. పి. సాబ్."

"సి. ఐ. డి సర్కిల్ సాబ్".... పోలీసులు చెవులు కొరుక్కో-సాగారు.

పది నిముషాలు గడిచాయి. సబ్ ఇన్‌స్పెక్టర్ రూమ్‌నుంచి అద్దంలా మెరుస్తూన్న బూట్లు బయటి కొచ్చాయి. హుందాగా నడిచి జీపు ఎక్కాయి. మళ్ళీ చెవులు పగిలే ఇంజను రొద.... మళ్ళీ గుడు, గుడు, గుడు.... వాహనం వెనక్కి తిరిగింది.

కదిలిపోతూన్న జీప్‌కు సబ్ ఇన్‌స్పెక్టర్ శాల్యూట్ కొట్టాడు.

అంతా అయోమయం, స్తబ్దత-పది నిముషాలు గడిచి పోయ్యాయి.

"మూడు సింగిల్ భోజనాలు-అర్జెంట్-" ఒరుకు"-హెడ్ కానిస్టేబుల్ కేక. ఆ ఉత్తర్వును శిరసావహించిన కానిస్టేబుల్ సైకిల్‌పై పరుగు. భోజనాలు వచ్చాయి. పరిచిన విస్తళ్ళముందు కూర్చోమని ఆ ముగ్గురి అభాగ్యులకి ఆదేశం. వడ్డించిన విస్తళ్ళను కెలుకుతున్నాయి వాళ్ళ చేతివేళ్ళు.

వ్యాకోచంచెందిన వాళ్ళ మనస్సులలో నర్తిస్తున్నాయి భయాందోళనలు. జర్మన్ సిల్వర్ గ్లాసులు పైకెత్తి "గడ, గడ" గొంతులో నీళ్ళు పోసికొని గుటకలు వేశారు. ప్రశాంతమైన, సువిశాలమైన సముద్రంలో ఆఖరి గుటకలు వేస్తూన్న చిన్న చిన్న పడవలా వుందా శబ్దం.

సిలారంగు పోలీసు వాహనం లోనికి దూసుకొచ్చి ఆగింది.

ముందు సీట్లతో సంబంధం లేకుండా చుట్టూ ఇనపజల్లెడ. వెనుకవైపు రెండు తలుపులు. డ్రయివర్ ప్రక్కనున్న ఫ్రంట్ సీటులో సి. ఐ. డి. సర్కిల్ ఇన్‌స్పెక్టర్. ఆయన మోకాళ్ళపై ఆఫీసు ఫైలు. ఫైలులో కాగితాలు. కాగితాలలో బంధించబడిన బతుకులు.... గాలికి రెపరెపలాడుతున్నాయి.

"తొందరగా తిని తెమలమను-" సర్కిల్ గారు మెడ బయటికి నిక్కించి పిసుక్కున్నాడు. తన బంగారు రంగు కళ్ళద్దాలు నాజుగ్గా సరిచేసికొంటూ.

తిని చేతులూ, మూతులూ తుడుచుకోక ముందే. వ్యాన్ ఎక్కమని ఆజ్ఞ.

"ఎందుకు?"

"ఎక్కడికి?".... ఆతురత నిండిన విద్యార్థుల కంఠాలు ప్రశ్నిస్తున్నాయి.

"మాకు మాత్రం ఏం తెలుసు?"....

"మాకెందుకు చెబుతారు?"....సిన్సియారిటీ నిండిన రక్షకభటుల సమాధానాలు.

వెనక తలుపులు భళ్ళున తెరచుకున్నాయి. లెక్చరర్ ముందు. తరువాత ఇద్దరు స్టూడెంట్స్-మూలకు ఒరిగారు. తరువాత వాళ్ళకు నాల్గురెట్లు భద్రతా సిబ్బంది. సిబ్బంది పటాటోపాలు- బూట్లు, లాఠీలు, బంధూకులు, చిప్పటోపీలు, గొంగళ్ళ పక్కచుట్టలు. తుపాకుల మడమలు క్రింద ఆన్చి బారెల్ పైభాగం గాలిలో నిలిపిన సాయుధ బలగం వాహనం నిండా సర్దుకొంది.

వ్యాన్ కదలడానికి సిద్ధంగా వుంది.

రాజేశ్వర్రావ్ గుండె వేగంగా కొట్టుకోసాగింది.

తన తండ్రి ఇంకా రాలేదు. ఈ ఆకస్మిక పరిణామం ఆయనకు తెలియదు. ఆయన ఎటువెళ్ళాడో ఏమో!.... తన తండ్రి తిరిగివచ్చి తనకోసమై ఎంత పరితపిస్తాడో, తన ఆచూకీ కోసం ఎంత ఆరాటపడతాడో ఊహించుకొని అతని శరీరం చల్లబడిపోసాగింది.

సహాయాన్ని అర్థిస్తూ అతని చూపులు పోలీసుల చుట్టూ తిరిగాయి.

సహాయపడే మంచి పోలీసుకొరకు అతని కళ్ళు వెతకసాగాయి.

పోలీసులు తనకేసి ఎవరూ చూడటం లేదు. తమ ముగ్గుర్నీ ఎవరూ పట్టించుకోవటంలేదు. అధికారులవల్ల అలవరచుకొన్న విధేయతతో కూడిన భయంతో వాళ్ళ కళ్ళ కాంతి విహీనంగా ఉన్నాయి. కారుచీకటిలో తిరుగుతున్నట్లు. విధేయులైన రక్షకభటులు పట్టపగలే తచ్చాడుతున్నారు.

"తన తండ్రికి ఎవరుచెప్తారు? తనను తీసికెళ్ళిన వార్త" ఆందోళన పడసాగాడు.

అమాయకుడైన తన తండ్రి.... రోజూ ఉదయం ఏడు గంటలకల్లా పోలీసుల కన్నా ముందే హాజరవటం — అందరికీ టిఫిన్లు, టీయిలు తెప్పించటం — తన విడుదలను గూర్చి పోలీసులను ప్రశ్నలడగటం- స్నేహితులందరినీ సహాయం చెయ్యమని బతిమలాడటం- కనపడిన ప్రతి వాడితోనూ తన బాధను చెప్పుకోవటం - డబ్బు మంచినీళ్ళప్రాయంగా ఖర్చుపెట్టడం లాటి అన్ని దృశ్యాలూ అతని కళ్ళముందు పరిభ్రమించసాగాయి.

తన తండ్రి వచ్చే వరకూ "వ్యాన్" ఆపమని బతిమాలుకొందామనుకొన్నాడు.

కానీ ఎంతసేపని ఆపగలరు?

"అయిదు నిముషాలా?....పది నిముషాలా?..అర్ధగంటా?అరెరే ....ఉండీ.ఉండీ ఇప్పుడేపోయ్యాడే" అని తల్లడిల్లిపోసాగింది మనస్సు.

వెనుకడోర్స్‌కు తాళాలు పడిపొయ్యాయి. తాళాలు ఫ్రంట్ సీటులో ఉన్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జేబులోకి వెళ్ళిపొయ్యాయి. వ్యాన్ కదిలింది.


వ్యాన్ కదిలే చివరి క్షణంలోనైనా తండ్రి కనిపిస్తాడేమోనని ఆశగా, పరీక్షగా, అన్వేషణతో చూశాడు.... కానీ ఫలితం శూన్యం.

---

ఒక పెద్దమనిషి పేపర్లో ఇలా ప్రకటన ఇచ్చాడు

ప్రకటన

"నందకుమారా నీవు ఎక్కడ ఉన్నా వెంటనే తిరిగిరా!



ఆరు థియేటర్లలో మన "ఎ" సర్టిఫికేట్ చిత్రాలు ఆడుతున్నాయి.

ఇట్లు,
మీ నాన్న"

●

జడ్జి : "అద్దం పగులగొట్టి ఎందుకు దొంగిలించావు ఆ ముత్యాలహారాన్ని?

ముద్దాయి : "అయ్యా! ఆ హారం ప్రక్కన "మంచి తరుణం మించిన దొరకదు ఆలసించిన ఆశాభంగం" అని వ్రాశారు. అందుకనే దొంగిలించాను."

—డి. అహల్య, విజయవాడ

## మినీకథ

# పెంపకం

### వి. రామచంద్రరావు



ఆరేళ్ళ క్రితం కొత్తగా పెళ్ళి చేసుకున్న మా వెంకట సుబ్బారావుకి వరసగా ఇద్దరు మగపిడుగులు పుట్టారు. ప్రస్తుతం పెద్దాడికి అయిదేళ్ళు. రెండోవాడికి మూడేళ్లు. సుబ్బారావుకి తీరిక దొరికినప్పుడల్లా ఆయిద్దరినీ కట్టడి చేసి శిక్షగా తెగ పెంచుతూ వుంటాడు. ఏ కొంచెం అల్లరి చేసినట్టున్నా సరే గంటలు గంటలు వుపన్యాసాలిచ్చి వాళ్ళకి అల్లరంటే విరక్తి పుట్టేవరకు ఒదలడు.

ఓసారి తను చెప్పినట్టు వినడం లేదని పిల్లలిద్దరితోనూ మాట్లాడ్డం మానేశాడు. తన ప్రేమకోసం తహతహలాడి వాళ్ళు అల్లరి మానేసి తమతో మాట్లాడమని తనని ప్రాధేయపడాలని సుబ్బారావభిప్రాయం.

అయితే వాళ్ళ పెద్దాడు ఒక ఆదివారం మధ్యాహ్నం వాడి గర్ల్ ఫ్రెండుతో ఆడుకుంటూ– "మా నాన్న మాతో మాట్లాడ్డం లేదు. మాకెంత బావుందో" అని లొట్టలేసుకుంటూ చెప్పటం విన్న సుబ్బారావుకి మతి పోయింది.

ఎవరింటికయినా వెళ్ళగానే వాళ్ళని అది పెట్టండి. ఇది పెట్టండి అని వేంచుకు తింటున్నారని సీరియస్సయిపోయిన సుబ్బారావు ఫ్రెండ్స్ ఇళ్ళకి వెళ్ళడం దాదాపు మానుకున్నాడు.

ఈమధ్య– ఇంటికెవరయినా కొత్తవాళ్ళు రావడం ఆలస్యం. పిల్లలిద్దరూ వాళ్ళని చుట్టేసి "మాకేం దెచ్చారు? తింటానికి మాకేం దెచ్చారు?" అంటూ వాళ్ళ చేతుల్లో సంచులు వూడలాక్కుని తనిఖీ చెయ్యడం రివాజయిపోయింది. దాంతో సీరియస్సున్నరయిపోయిన సుబ్బారావు ఒక సాయంత్రం వాళ్ళిద్దరినీ అందిపుచ్చుకుని వుమ్మడిగా గంటన్నర ప్రవయివేటు చెప్పాడు.

ఇంటికొచ్చినవాళ్ళని అలా అడక్కూడదనీ- వాళ్ళంతట వాళ్ళే ఏమన్నా పెడితేనే తినాలనీ. ఈసారి ఎవర్నయినా "ఏం దెచ్చారు" అని అడిగినట్టుంటే చంపేస్తానని 'చ'కు ఒత్తిచ్చి మరీ చెప్పాడు-సుబ్బారావు.

ఒక సాయంకాలం నేనూ సుబ్బారావు వాళ్ళింటిదగ్గర కూర్చుని. ఈ మధ్య మరీ దిగజారిపోతున్న సినిమాల లెవిల్ గురించి మధనపడుతుండగా సుబ్బారావు దూరపు బంధువొకాయన ఒచ్చాడు. ఇహ వెళదామని లేచాన్నేను.

అంతవరకూ బజార్లో ఆడుకుంటున్న పిల్లలిద్దరూ ఆయన్ని జూసి వరిగెత్తుకొచ్చేసి–

"పెడితే తింటాం.... పెడితేనే తింటాం.. పెడితేనే తింటాం...." అంటూ వెర్రి చూపులు చూస్తున్న ఆ ఒచ్చినాయన చుట్టూ గుండ్రాలు తిరగడం మొదలెట్టారు.

అప్పుడు చూడాలి పాలిపోయిన మా వెంకట సుబ్బారావు మొహం!

●

---

మేఘంలా లేచింది ఎర్రదుమ్ము.

దుమ్ము వెనుక మనుషులు-అస్పష్టంగా. లీలగా. వికృత రూపాలతో ఒక్క క్షణంలోనే దూరమైపోసాగారు. సందులూ-గొందులూ దాటి కమాన్ వద్ద మలుపు తిరిగిన పోలీసు రథం జాతీయ రహదారిపైకొచ్చి వేగాన్ని పుంజుకొంది.

*　*　*

రెండు గంటలు. తండ్రి తిరిగి వచ్చాడు.

విద్యార్థుల కోలాహలం. వాళ్ళకు కావలా కాస్తున్న రిజర్వు దళాల హడావుడీ లేవు. పోలీస్ స్టేషన్ బోసి కాదుతోంది. చడీ చప్పుడూ లేని ఆ వాతావరణాన్ని అల్లంత దూరాన్నే పసిగట్టి. పెద్ద పెద్ద అంగలతో బ్యారక్ కేసి నడిచాడు. బ్యారక్ అంతా నిర్మానుష్యంగా నిరాశాజనకంగా ఉంది. లోపల గోడచుట్టూ పోలీసులు యూనిఫారాలు దాచుకొనే చెక్క పెట్టెలున్నాయి– శవపేటికల్లా. విద్యార్థులు గోడవారకు పెట్టుకొన్న ఎయిర్ బ్యాగ్స్. తదితర సామానులు లేవు. గోడ మేకులకు తగిలించిన గోధుమరంగు పొడుగులాగు. లెక్చరర్ లాల్చీలు లేవు.

ఆయన గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి. మూతి ప్రక్కనుండి జివ్వు మంటూన్న నరాల ఉద్రిక్తత చెవుల్లోకి దూసుకుపోయింది. శరీరమంతా చిరుచెమటలు పోశాయి. ఆ షాక్ నుంచి తేరుకోటానికి రెండు నిముషాలు పట్టింది. గుండె చేతితో పట్టుకొని నొప్పి తగ్గేవరకూ కిటికీలో కూర్చుని మళ్ళీ పరికించి చూశాడు.

విద్యార్థులే కాదు....నల్లకంబళ్ళతో చుట్టబడిన పోలీసుల పక్కచుట్టలు కూడా లేవు.

లాకప్ రూమ్ కేసి చూశాడు. అందులో నేరస్థులు పొడినేలపై పడుకొని దుప్పటి తీసికొని నిద్రపోతున్నారు. ఇన్స్పెక్టర్ గదిలో కుర్చీ ఖాళీగా వుంది.

వరండాలో సెంట్రీ నిలబడి ఉన్నాడు- కంచు విగ్రహంలా.

"ఈళ్ళను.... ఈ కాలేజీ పిల్లగాళ్ళను ఎటు తీసుకొని పోయిర్రు?".... అడిగాడు బ్యారక్ వేపు వేలు చూపుతూ.

"నాకేం ఎరిక? నేనిప్పుడే డ్యూటీలో కెక్కినా! పొద్దుగాల సెంట్రీ డ్యూటీ చేసినవాళ్ళ కెరుక....గటుపోయి ఆమీన్ సాబ్ ను కనుక్కోండి....ఆయన కూడా ఇప్పుడే పోయిండు".... క్వార్టర్స్ వైపు వేలు చూపించాడు.

ఇన్స్పెక్టర్ ఇంటివద్దకెళ్ళి అడగటానికి కొద్దిసేపు తటపటాయించాడు. "ఇక్కడికెందుకొచ్చావని కసురుకుంటాడేమోనని కొద్దిగా భయపడ్డాడు. 'తిడితే తిట్టాడులెమ్మ'ని మళ్ళీ గుండె నిబ్బరం చేసుకొని క్వార్టర్స్ వైపు కాలు కదిపాడు.

తలుపులు వేసి ఉన్నాయి. తలుపు తట్టకుండా "ఆమీన్ సాబ్. అమీన్ సాబ్"

అంటూ పిలిచాడు.

"ఎవరూ!.... దొర తిని ఇవ్వు దే పన్నడు.... లేవద్దని చెప్పండు". తలుపులు ఓరగా తెరిచి అతని భార్య చెప్పింది.

కొత్తగా కాపురానికొచ్చిన ఆమె కళ్ళలో తెలివితేటలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఆమె కట్టు, బొట్టులో పెద్ద చదువు చదివిన లక్షణాలు స్ఫురిస్తున్నాయి. చదువూ సంస్కారమూ మూర్తీభవించిన ఆమెను చూడగానే ఆ వృద్ధుడు అనాలోచితంగా చేతులెత్తి "నమస్తే" — అన్నాడు.

ఆమె ప్రతి నమస్కారం చేసి.... "చెప్పండి"....అంది.

"ఇక్కడ ఇన్నాళ్ళూ ఉంచిన కాలేజీ పిల్లగాళ్ళను వాళ్ళతో ఉన్న 'సార్'ను ఎటు తోలించినారో అడిగిరాండ్రి.అదే ముచ్చట అడిగిపోదామని వచ్చినా".... అన్నాడు సంజాయిషీ చెబుతూన్న ధోరణిలో.

"ఎండలో నిలబడిపోతిరి....ఇటురాండ్రి లోపలికి"అంటూ లోనికి ఆహ్వానించి తను లోపలిగదుల్లోకి వెళ్ళింది.

"హైద్రాబాద్ తీసుకొనిపోయిన్రంటా పోలీసు వ్యానులో ఇంతకుముందే" మళ్ళీ వచ్చి చెప్పింది.

"అయిదరాబాద్. అంటే. ఎక్కడంటః ఫలానా టాణా అని సెబితే నేను పోయి తెలిసికోగలను....అంత పెద్ద బస్తీలో ఎన్ని టాణాలని వెదకను! జర కనుక్కొని రండమ్మా!".... బ్రతిమాలసాగాడు.

ఆమె లోనికెళ్ళి అయిదు నిమిషాలవరకు రాలేదు. భార్యాభర్తలకుమధ్య వాదప్రతివాదనలు నడుస్తున్నట్లు మాటలు అస్పష్టంగా వినిపిస్తున్నాయి. కుర్రసబ్ఇన్‌స్పెక్టర్ గొంతు పెద్దవి చేసుకొని భార్యను గదమాయిస్తున్నాడు. ఆమె విస్తారంగా మాట్లాడుతోంది. భర్త చేతగానితనాన్ని ఎత్తిపొడుస్తూ చేతులు తిప్పుకుంటూ పడక గదినుండి బయటి కొచ్చింది.

"ఈయన గారికి ఏమీ తెలియదంట..... వాళ్ళంతా విప్లవకారులంట. వాళ్ళను ఎక్కడకు తీసుకెళ్ళాలో, ఏం చెయ్యాలో. అంతా సి.ఐ.డీ. వాళ్ళు. యస్. పి. సాబ్. వాళ్ళే చూసికొంటారట. వీళ్ళపని ఏమైనా అమాయక ప్రజలను తన్నటం. గుద్దటం తప్ప వేరే విషయాలు ఆలోచించే తీరిక ఉండదంట. హైదరాబాద్ వెళ్ళి. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌కు దగ్గరలో వున్న పోలీస్‌స్టేషన్లలో ఏదో ఒకచోట కనిపిస్తారని చెప్పమన్నార"ని ఆమె ముగించింది.

తనకు ప్రయోజనంకాని ఆ సమాచారం విని. ఆయన మౌనంగా నిలబడ్డాడు. ఒక్కక్షణం తలవంచుకొని ఆలోచించాడు. ఒక నిర్ణయానికొచ్చినట్లు తల పైకెత్తాడు.

రెండు చేతులూ జోడించి "నమస్తే".... అని పెద్ద పెద్ద అంగలువేస్తూ బస్‌స్టాండ్ వైపు నడిచాడు.

* * *

బస్ డిపోచేరి హైద్రాబాద్ బస్ ఎంక్వయిరీ చేశాడు. నాల్గు గంటలకు డీలక్స్ ఉందని చెప్పారు. చూస్తూ చూస్తూ ఆకాశం మేఘావృతమైంది. చల్లగా వానగాలి వీచసాగింది. గాలి.దుమ్ము. ఉరుములు ప్రారంభమైనాయి.

సరిగ్గా నాల్గింటికి స్టేజీ మీది కొచ్చింది—డీలక్స్.

డ్రయివర్ ప్రక్కనే ఉన్న ఫ్రంట్ సీటుపై కూలబడ్డాడు. బస్సు కదిలిన వెంటనే పోలీసు వ్యాన్‌ను అన్వేషిస్తూ తన చూపులు రోడ్డుకిరువైపులా పరుగెత్త సాగాయి.

రోడ్డు ప్రక్కన....

చెట్లూ. పంటచేలు- చిన్న చిన్న గుడిసెలతో. గూనపెంకుటిళ్లతో గ్రామాలు.

రోడ్డుమీద....

రంగు రంగు లారీలు. చిన్నకార్లు—ఎర్రెర్రని ఆర్ టి.సి. బస్సులు. అన్నిటినీ దాటుకొంటూ 'డీలక్స్' ముందుకు దూసుకొనిపోతోంది. కానీ సిరారంగు పోలీసు మోటారు— అజ అయిపూ లేదు.

సిద్దిపేట చేరింది బస్సు.

కొద్దిసేపాగి, వెంటనే బయలుదేరింది.

చినుకులు— చినుకులు— సన్న సన్నగా వాన. బస్సు ముందుకు పోతున్నాకొద్దీ వాన ఎక్కువైంది. రోడ్డుపై నీళ్ళు దొర్లిపో సాగాయి. పొద్దుకూకి చీకట్లు కమ్ముకో సాగాయి. బస్సు తన కళ్ళను తెరచి దూరంగా చూడసాగింది.

దాని శక్తివంతమైన కళ్ళ నుంచి ఫర్లాంగ్ దూరం వరకూ తెల్లని కాంతి. చీకటితో. వర్షంతో పోరాడుతూ కాంతి నేలపై దూసుకుపోతోంది. నిర్విరామంగా ఆడుతూన్న వైబ్రేటర్స్ బస్సు కన్నీటిని తుడుస్తున్నాయి. లయబద్ధంగా పని చేస్తూన్న ఆ వైబ్రేటర్స్ మీదుగా అతని చూపులు.

సిరారంగు పోలీసు మోటారుకోసం వెదుకుతున్నాయి.

"లేదు.... లేదు"... "ఎక్కడా లేదు".. చీకటి లాంటి నిరాశ.

చీకటి— కటిక చీకటి— బయట వర్షపు రొద.

ఏటవాలుగా నేలపైకి దూసుకొస్తున్నాయి చినుకులు.

గాలి....పిచ్చివాడు నవ్వుకొంటూ. అర్ధదిద్దంగా తిరుగుతూ. బూతులు తిడుతూ పరుగెత్తినట్లుగా పిల్చిగాలి. సుళ్ళు సుళ్ళుగా మెలికలు తిరుగుతూ రోడ్డువెంట పరుగెడుతోంది వర్షం....బస్సును ఏడిపిస్తోందివర్షం.

బస్ స్లిప్పవుతోంది. బస్సు ఏడుస్తోంది.

ఎత్తయిన కొండలు- గుట్టలు- రాళ్ళు—రప్పలూ-చెట్టుచేమాలేని బోడి గుట్టలు. ఎన్నో మలుపులు తిరిగి గుట్టల పైపైకి పోతోందిబస్సు. ఇంజను రోదిస్తూ బస్సును ముందుకు లాక్కుపోతోంది.

డ్రయివర్ తన ఎడమ చేతితో 'గేర్'ను బలంగా ఒత్తి పట్టి. క్రూరంగా తన కాలి క్రిందయాక్సిలేటర్‌నొక్కుతున్నాడు.ఇంజను సజీవమైన ప్రాణిలా మూల్గుతోంది.

"అబ్బ" గుండెపై తన చేతిని రుద్దుకుంటూ తన సీటులో వెనక్కి వాలాడు ఆ వృద్ధుడు. సన్నని పోటు గుండెల్లో నుంచి దూసుకుపోయింది.

గుట్టల పైకి ఎక్కిన బస్సు లోయల్లోకి దిగి మళ్ళీ పైకి వచ్చింది.

నగరపు పొలిమేరలు.

దూరాన జంటనగరాలు. నిర్మలమైన ఆకాశంలో నక్షత్రాలు మిలమిలా మెరిసినట్లు దూరాన విద్యుద్దీపాలు. విశాలమైన

పాలమూరు నుంచి బొంబాయికి వెళ్ళవలసి వచ్చింది పరశురాంకు జైనో ఇంటర్వ్యూ సందర్భంగా.

పట్టణంలో మొదటిసారిగా అలా రైల్వే స్టేషనులో అడుగు పెట్టిన పరశురాంకు తమతమ సామానులతో హడావిడిగా పరుగెడుతున్న. ఆ జనసందోహాన్ని చూసి తారెత్తిపోయింది.



తానూ ఆదరా బాదరా సామాన్లు పట్టుకొని పైకి మడిచిన పంట్లాంతో హడావుడిగా ఒక ఆసామిని సమీపించి "ఏమండీ మీరంతా నగరం ఖాళీ చేస్తున్నారా? వరదలొచ్చాయా! తుఫాను వస్తుందా" అని అడిగాడు ఆంగ్లంలో.

"కాదు-సిటీబస్ వచ్చింది" అన్నాడు ఆ ఆసామి చిరాకుగా పరశురాంవంక చూసి మళ్ళీ పరుగెడుతూ ఆంగ్లంలో.

— మొహమ్మద్ జఫరుల్లాఖాన్.
మహబూబ్‌నగర్

ప్రకృతిలో మానవ స్థావరాలకు నిదర్శనగా చిరు దీపాలు. మానవుడు సాధించిన విజ్ఞానాన్నీ, విద్యుద్దీపాలనూ చుట్టూఉన్న చీకటి పరిహసిస్తోంది.

మెరుపులు.... ఆకాశంలో దాక్కున్న అదృశ్య శక్తి వక్కిరించినట్లు వెకిలిగా మెరుపులు. ఒక విమానం ఆకాశంలోకి దూసుకుపోతోంది. ఎర్రటి, పచ్చటి దీపాలు వెలిగి ఆరిపోతున్నాయి— మిణుగురు పురుగుల్లా. ఆశలా ఆకారం లేకుండా అత్యంత వేగంగా దూసుకుపోతోంది— ఆకారంలేని విమానం.

నగరపు శివార్లు దాటింది బస్సు.

జంట నగరాల గుండెలపై పరిగెత్తుతోంది.

ఎన్నో వాహనాలు- చిన్నకార్లు- ఆటో రిక్షాలు- లారీలు— డబుల్ డెక్ బస్సులు— స్కూటర్లు, మోటార్లన్నీ పెళ్ళి కచ్చేడాల్లాగ ఒకదాని వెంట ఇంకొకటి ఉరుకుతున్నాయి. వాటిని తప్పించుకుంటూ, దారి వెతుక్కుంటూ తన బస్సు పోతోంది. ఎన్నో రంగుల వాహనాలు — ఎర్రవి— పచ్చవి—తెల్లవి....ఇంకా ఎన్నో రంగులు. కానీ సిరా రంగు పోలీసు మోటారు మాత్రం లేదు.

'బస్సు' నిలబడిపోయింది.

"కోటీ సెంటర్".... కండక్టర్ హెచ్చరిక.

నగరపు నడిబొడ్డుపై కాలుపెట్టిన ప్రయాణీకులు రోడ్డుప్రక్కన హోటల్స్‌లోకి పరుగెడుతున్నారు. వర్షం....జల్లులు. చివరగా వెంకటేశ్వర్రావ్ దిగాడు. తడుస్తూ మెల్లగా నడిచాడు పేవ్‌మెంట్ మీదికి. ఎటు వెళ్ళాలో, ఎవరి నడగాలో తోచలేదు. తన చుట్టూఉన్న జనసందోహాన్ని పరిశీలించాడు.

రాత్రింబవళ్ళు తెలియని నగరం - లక్షలాది జనసమూహం — యంత్రాల్లాంటి మనుషులు — మనుషులు నడిపే యంత్రాలు. జనసమ్మర్దంతో తొక్కిసలాడుతూన్న ఈ జీవన ప్రవంతిలో ప్రతి వ్యక్తీ ఏకాకి. యాంత్రిక నాగరికత. ఆర్థిక సంబంధాల నాగరికత. మానవ సంబంధాలు, మానవత్వపు విలువలూ హరించుకుపోయిన నగరాలు.

దిక్కు లేనివాడిలా కృంగిపోయాడు.

వెంటనే నిర్ణయానికి వొచ్చినట్లు మీసాలు దువ్వుకోసాగాడు.

ఆటో రిక్షాని పిలిచి ఉస్మానియా యూనివర్సిటీ ముందున్న పోలీసు స్టేషన్ వద్ద దింపమన్నాడు. కాచిగూడా పోలీసు స్టేషన్ వద్ద ఆగింది ఆటో. కానీ తన కొడుకు అక్కడ లేడు. ఆయనకు ఆందోళన ఎక్కువైంది. అతని ఆందోళనను కానిస్టేబుల్స్ 'క్యాష్' చేసికొన్నారు. తమ సంతాపాన్ని వ్యక్తపరచి 'టిప్స్' పొందగలిగారు. వాళ్ళకున్న పరిమిత పరిజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులను లోగడ నిర్బంధించిన స్టేషన్లు చెప్పి, ఆయనను ఓదార్చి, మరొక ఆటో కుదిర్చి సుల్తాన్‌బజార్ పోలీసు స్టేషన్‌లో దింపమన్నారు.

అక్కడకూడా అదేతతంగం. జంటనగరాలలో అన్ని పోలీసు స్టేషన్లనూ గాలించాడు. కానీ ఫలితం శూన్యం. తన కొడుకు ఆచూకీ తెలియలేదు. ఆబిడ్స్ సర్కిల్‌లో ఆటో దిగాడు.

తెరలు-తెరలుగా వర్షపు జల్లు.

రివ్వు-రివ్వున వీస్తోంది ఈదురుగాలి.

శరీరం చల్లబడి ఒణుకు పుట్టసాగింది.

నగరంలో దుకాణాలు నిద్రకుపక్రమిస్తున్నాయి. వరండాలలో బిచ్చగాళ్ళు తమ తమ స్థలాలకై పోట్లాడుకుంటున్నారు. రంగు రంగుల దీపాల తోరణాలతో 'బార్స్' వెలిగిపోతున్నాయి. బార్స్ ముందున్న కార్లు పేవ్‌మెంట్ ప్రక్కన కునికిపాట్లు పడుతున్నాయి. ఆ కార్లలోని డ్రైవర్లు స్టీరింగ్‌పై తలలు పెట్టి కునుకుతున్నారు.

అతను ప్రక్కనున్న ఇరానీ కేఫ్‌లోకి వెళ్ళి రెండు కప్పులు టీ పోశాడు— గొంతులో. మళ్ళీ కొత్త ఆలోచనలు— మళ్ళీ కొత్త సత్తువ— మళ్ళీ కొత్త ఆశలు. తెల్లవారేసరికి వాళ్ళెక్కడున్నారో తెలుసుకోవాలనే సంకల్పం—పట్టుదల.

మళ్ళీ క్రొత్త ఆటో ఎక్కాయి అతని కాళ్ళు.

నగరపు శివార్లలోని బొల్లారం, సనత్ నగర్, మలక్‌పేట- అన్ని పోలీసు స్టేషన్లనూ చుట్టుముట్టింది ఆటో. నిరాశ ఎదురైంది. ఆందోళన ఎక్కువైంది. ఆటోని మెడికల్ కాలేజీ హాస్టలుకు తిప్పమన్నాడు. తన కొడుకుతో చదువుకొంటున్న ఫైనలియర్ విద్యార్థులతో అర్ధరాత్రి చర్చలు జరిపాడు. అంతా నిష్ప్రయోజనం. అందరూ పెదవి విరిచారు.

"తెల్లవారిన తరువాత చూద్దాం."

"రెస్ట్ తీసికోండి"

"మీరీవిధంగా తిండీతిప్పలు మాని నిద్ర లేకుండాతిరిగితే, మీ ఆరోగ్యం చెడుతుంది."

"వాళ్ళకేం కాదు. మీరేం దిగులు పడకండి." ఎన్నో అనునయాలు. హెచ్చరికలు, విన్నపాలు.

"మరి ఏరి వాళ్ళు....ఏ పోలీసు స్టేషన్‌లో పెట్టకుండా వాళ్ళను ఎక్కడకి తోలకపోయినట్టు"....ఎదురు ప్రశ్న వేసి ఉత్తరీయం విప్పి భుజాల మీదుగా కప్పుకొని బయటికి నడిచాడు. హాస్టలు గేటుదాటి రోడ్డున పడ్డాడు.

వాన వెలిసింది. రోడ్లు తడి ఆరుతున్నాయి. గోమాతలు నడిరోడ్డుపై పడుకొని నెమరు వేస్తున్నాయి. ఎక్కడో దూరాన చౌకీదార్ నాల్గుగంటలు కొట్టాడు. లైటు స్థంబంవెలుగులో నిలబడి డబ్బులెక్క చూసుకొన్నాడు. 'టిప్స్'కు, ఆటోలకి పోగా మిగతా చిల్లర రూపాయలు పేర్చుకొన్నాడు. నిర్మానుష్యమైన నగరవీధుల్లో తూలుకుంటూ మెల్లిగా బస్‌స్టాండ్ వైపు నడక సాగించాడు.

## మహాకవి శ్రీశ్రీకి రెడ్ శాల్యూట్

మహాకవీ
ఎర్రజెండా కప్పుకొని
ఎర్రపుస్తకాలు నింపుకొని
ఎక్కడికి వెళ్ళగలవు నీవు?....
నీవు ఎక్కడికీ వెళ్ళలేవు
నీవు ఇక్కడే....
అసంఖ్యాక అభిమానుల
ఆరాధకుల గుండెల్లో పదిలంగా
గూడుకట్టుకొని ఇక్కడే వున్నావ్

అనితరసాధ్యమైన
నీ మహాప్రస్థానం
ఆగిపోయిందన్న వార్త
మృత్యువు మాకు కల్పించిన
ఆప్టికల్ ఇల్యూషన్.

కత్తి అంచుపై నడిచి నడిచి
రక్తతర్పణ చేస్తూ ఎక్కడికెళ్ళావ్ నిన్న?
విప్లవ విహంగం 'షెల్లీ' సరసన
కవితా విన్యాసాల 'స్విన్‌బర్న్' వెనుక
రుధిరజ్వాలల నజ్రుల్ ఇస్లామ్-ప్రక్కన
నిలబడతావా ఇప్పుడు—ఎప్పుడూ
యస్-యస్-అవును-అవును
నీవు చిరంజీవివి
నీవు అమరుడవు
ఆద్యంతాలు లేని అనంతం
నీ జీవితం.

నిత్య సంచలిత
విప్లవ కేతనమా!
నిత్యసంస్మరిత
విప్లవ తేజమా
నీకు జోహారు, జోహారు.
'మానవుతే నా సంగీతం
మానవుడే నా సంకేతం' అన్న
విప్లవద్రష్ట—విప్లవ రవీ
నీకు మా రెడ్ రెడ్ శాల్యూట్.

—కాడిగిరి పోతరాజు

మేల్కొన్న "సైరన్లు" కార్మికులను పనుల్లోకి రమ్మని గట్టిగా పిలుస్తున్నాయి. షిఫ్ట్ దిగిన కార్మికులను తీసుకొని పోతున్నాయి ప్రయివేట్ వాహనాలు. మిల్కు బూతుల్లో సీసాలను దించుతున్నాయి- మిల్క్ వాన్స్.

కొడుకుని గూర్చిన ఆలోచనలతో మెదడు దహించుకుపోసాగింది.

నిర్లక్ష్యంగా కాళ్ళీడ్చుకొంటూ వెళ్ళి ఫస్ట్‌బస్ అందుకున్నాడు.

తన స్వగ్రామం చేరేసరికి పగలు పన్నెండయింది.

బట్టలు ఎర్రదుమ్ము కొట్టుకొని నలిగి పోయ్యాయి. నిద్రాహారాలు లేకుండా తిరగటం వలన కళ్ళు లోపలికి పీక్కుపోయి జ్యోతుల్లా మండుతున్నాయి. పెదవులు ఎండిపోయి పగుళ్ళు చూపాయి. విపరీతమైన జ్వరంతో, చలితో శరీరం పట్టుతప్పి పోసాగింది. లేని ఓపిక తెచ్చుకొని ఇంటికేసి నడిచి పంచలో వాల్చివున్న మంచంపై కూలబడ్డాడు.

"బుజ్జమ్మా.... బాపుకు మంచినీళ్ళు తీసుకురా!".... తలక్రింద పెట్టడానికి దిండు తీసికొచ్చిన భార్య అంది.

"కొడుకు సంగతి ఏమయింది?".... తల క్రింద దిండు సరిచేసి ఆమె అడిగింది.

"తెలవదు"....

"తెలవదా?.... అదేం?.... నిన్నటి నుంచి తిరిగినా కొడుకు సంగతి తెలవదా?" ఆమె రెట్టించింది.

"అంతే. తెలవదు".... మంచినీళ్ళు పుక్కిలించి ఊసి, గటగట చెంబుడు మంచినీళ్ళు త్రాగి మునగడ తీసికొని పడుకున్నాడు. మంచినీళ్ళు అందించిన కూతురు లోనికెళ్ళి గొంగళి తెచ్చి నిండుగా కప్పింది.

ఇంట్లో అన్నదమ్ములూ, అక్కచెల్లెళ్ళూ అందరూ తండ్రిచుట్టూ మూగారు. చుట్టాలు- ఊళ్ళో చిన్నా పెద్దా అంతా చావిట్లో చేరారు- వార్త తెలిసికోటానికి. ఏ స్టేషన్‌లోనూ లేడన్న వార్త విని అందరూ నిర్ఘాంతపొయ్యారు. తల్లిదండ్రులకు తమ పిల్లల ఆచూకీ తెలియపరచక హింసించే ప్రభుత్వం పట్ల అందరిలోనూ కసి.

తల్లిదండ్రులకు ధైర్యం కలిగించటానికీ, ఓదార్చటానికీ అందరూ ప్రయత్నిస్తున్నారు. ఎవరికి తోచిన వ్యాఖ్యానాలు వాళ్ళు చేస్తున్నారు.

"నువ్వు ఏమైనా చెప్పుబావా.... పోలీసు స్టేషన్‌కు పోవటమంటే పెద్దపులి నోరికలోకి పొచ్చినట్టేననుకో....అసలు మనోడ్ని పోలీసులకు దొరకనియ్యకుండా సెయ్యాల్సింది మనం".... ఒక చుట్టం అన్నాడు.

"వీళ్లు నక్సలైటుపార్టీ వాళ్ళంట. పోయిన నెల పోలీసులు సిద్దిపేట అడవుల్లో నలుగురు టూడెంట్ పోలగాళ్ళను చెట్లకు కట్టేసి నిలువునా కాల్చి పారేశారంట. ఆళ్ళు నలుగురూ తక్కువ చదువు చదివినోళ్ళు కాదు. అందులో ఒకడు ఇంజనీరు చదివినోడంట. ఏ టేషన్‌లో లేరంటే సిద్దిపేట అడవుల్లోకి గిట్టా తీసుకుపోలేదుగదా మన పిల్లగాళ్ళను" అమాయకంగా చెప్పుకు పోసాగాడు, ఆ ఊరిలో అడపా తడపా పాత దినపత్రికలు క్షుణ్ణంగా చదివే రైతు సోదరుడు.

"అతే నంటావా? అంతేనంటావా? నేనూ అంతే.... ఆఁ-ఆఁ...."

నంగిమాటల్లోకిదిగిపోయింది ఆ వృద్ధుని కంఠం. మూతి ప్రక్కగా లాక్కుపోసాగింది. కనుగుడ్డు ప్రక్కకు తిరిగింది. కుడి చెయ్యీ, కాలూ ముడుచుకుపోయి అచేతనంగా పడిపొయ్యాయి.

"పచ్చవాతం....పచ్చవాతం".... కేకలు.

గొల్లున ఏడుపులు.

ఎందరో అమాయకులైన తల్లిదండ్రుల ఆక్రందనలతో దేశమంతా మార్మోగసాగింది. ఎవరికీ వినిపించనీ, ఏ ఆకాశవాణీ 'రిలే' చెయ్యని ఈ ఆర్తనాదాలు చరిత్ర పుటలలోకి ఎక్కక అనంతవాయువుల్లో కలిసిపొయ్యాయి.

దేశానికి ముప్పు వాటిల్లింది.

---

Dear Mr Raju,


[illegible]

Keep it up. Wish you the best.

[illegible]
14. 9. 1982 Sri Sri

శ్రీశ్రీకి నచ్చిన కార్టూన్

బాలనేరస్థులు




జూన్ - 82